ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - విశాఖ : దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ, అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో నవంబర్ 25న పార్లమెంట్ మార్చ్‌ని జయప్రదం చేయాలని ఎఐవైఎఫ్ సహాయ కార్యదర్శి మహంకాళి సుబ్బారావు కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా ముఖ్యుల సమావేశం అల్లిపురం దగ్గర నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో అచ్యుత్ అధ్యక్షతన జరిగింది. చలో ఢిల్లీ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశ వ్యాప్తంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్‌ను అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని నిలుపుదల చేయాలని, దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నవంబర్ 25 పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. నరేంద్ర మోడీ అధికారంలోకి రాక ముందు ఎన్నికల సమయంలో ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఎనిమిది సంవత్సరాల గడుస్తున్నా నేటికీ కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వకపోగా నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నిస్తే పకోడీ బండ్లు పెట్టుకుని బ్రతకండి అంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్ర మంత్రులు మాట్లాడడం సిగ్గుచేటనీ అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నటు 27 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా యువతకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్ మెంట్ గ్యారంటీ యాక్ట్‌ను అమలులోకి తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నిర్మాణ బాధ్యులు క్షేత్రపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు. ఏఐవైఎఫ్ విశాఖ జిల్లా నూతన కన్వీనర్‌గా ఎరిపిల్లి రాంబాబును (పెందుర్తి నియోజకవర్గం), జిల్లా కో కన్వీనర్లుగా కె.అచ్యుత్ (గాజువాక), మధురెడ్డి (తూర్పు), నాగరాజు (ఏఐఎస్ఎఫ్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీలు ఫిబ్రవరిలో జరుగే మహా సభల వరకు పనిచేస్తాయని ప్రకటించారు..

మాజీ మంత్రి అయ్యన్నకు సీపీఐ నాయకుల మద్దతు

విశాలాంధ్ర - నర్సీపట్నం : ఇటీవల సీఐడీ పోలీసులు అరెస్టు చేసి బెయిల్‌పై వచ్చిన మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడును ఆదివారం సీపీఐ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శించి మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి జి.గురుబాబు తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే వారిని అణగ దొక్కడమే పనిగా ఈ ప్రభు త్వం వ్యవహరి స్తుందన్నారు. ఇటువంటి చర్యలు సరైనవి కాదన్నారు. ప్రజలు వీటన్నింటిని గమనిస్తున్నారన్నారు.

తర్లువాడలో విజిలెన్స్ వారోత్సవాలు

విశాలాంధ్ర - ఆనందపురం : విజిలెన్స్ అవగాహన కార్యక్రమం ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో 56వ బెటాలియన్ ఐటిబిపి విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా తర్లువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెయింటింగ్ కాంపిటీషన్ జరిపారు. అందులో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యా యులు విద్యార్థులతో విజిలెన్స్ అవగాహన పట్ల ప్రతిజ్ఞ చేయించారు.

ఘనంగా 'సుంకర' జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని ఖండివరం గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సుంకర శ్రీనివాస రావు 50వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అప్పల రాజుపురం లలితాదేవి వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేశారు వృద్ధులకు ఉదయం అల్పాహారం భోజనంతో పాటుగా రొట్టెలు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లాలం శారదా వరలక్ష్మి జానకిరామ్ ఎంపీపీ కూరచా జయమ్మ నారాయణ మూర్తి కోఆప్షన్ సభ్యులు షేక్ సూర్యనారాయణ మూనూరి సన్నిబాబు సింగంపల్లి ముత్యాల నాయుడు కర్రి వరాహమూర్తి వెచలపు కామేష్ బొడ్డకాయల చిన్నమనాయుడు మొల్లి రాము ఎద్దు నాగరాజు పాము జగన్నాథరావు పాల్గొన్నారు.

మధురవాడ సర్వేనెంబర్ 336లో రూ.1000 కోట్ల కుంభకోణం

టీడీపీ నేత బండారు సత్యన్నారాయణ ఆరోపణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖ టీడీపీ కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ జగన్ సతీమణి ప్రోద్బలంతో మధురవాడలో సర్వే నెం 336 లో వెయ్యికోట్లు పైబడి కుంభకోణం జరుగుతోందని, 2019 లో రూ. 93 కోట్లకు ఒన్ టైమ్ సెటిల్మెంట్ కింద రమేష్ కుమార్ బంగూరికి చెందాల్సిన భూమిపై కుట్ర జరిగిందన్నారు. మూడున్నరేళ్లు ఆగి ఇప్పుడు రిజిస్ట్రేషన్‌కు ఎందుకు సిద్ధపడ్డారని, సిఎం భార్య భారతి, ధనుంజయ్ రెడ్డిని పంపించి కథంతా నడిపించారని ఆరోపించారు. జగన్‌కు తమ్ముడైన అనీల్ రెడ్డికి క్యాపిటల్ లక్ష్య పేరుతో ప్రకటన ఇవ్వడం అసలు విషయం బైటపడిందన్నారు. దీనిపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మధురవాడలో ఏభై ఎకరాల్లో వెయ్యికోట్ల భూకుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలి డిమాండ్ చేస్తున్నామన్నారు. విశాఖ టీడీపీ పార్లిమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖలో భూములను అడ్డగోలుగా దోచుకుంటున్నారని, వైసీపీ నేతలు చేస్తున్న భూదందాలు మీద పోరాటం చేస్తున్నాం అన్నారు. విశాఖ తూర్పు నియోజక వర్గ శాసన సభ్యుడు వెలగ పూడి రామ కృష్ణ బాబు మాట్లాడుతూ విశాఖ లో వైసీపీ నేతలు భూ దందాలు దిగారని, ఎంపీ విజయ సాయి రెడ్డి, ఎంపీ ఎంవివి, మరో వైసీపీ ఎంపీ వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అయ్యిపోయారని, ఇప్పుడు జగన్ బినామీ అనిల్ రెడ్డి విశాఖలో అడుగుపెట్టారని, విశాఖ లో ఈ స్థిరాస్తి కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

జగన్ ప్రజాసంకల్పయాత్రతో విప్లవం : ఎమ్మెల్యే అదీప్‌రాజ్

విశాలాంధ్ర - పెందుర్తి : ఆనాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర ఏపీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. జగన్ ప్రజా సంకల్పయాత్ర చేపట్టి ఐదేళ్ల పూర్తి అయిన సందర్భంగా పెందుర్తి కూడలిలో గల వైయస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి ఆయన క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2019 వరకు రాష్ట్రంలో దారుణ పరిస్థితులు ఉండేవని, జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, జడ్పిటిసి ఉప్పిలి దేవి కనకరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ కోడిగుడ్ల దేవి సాంబ, పిఎసిఎస్ చైర్మన్ గొర్లె రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు నక్క కనకరాజు, 96వ వార్డు పార్టీ అధ్యక్షులు ఎల్బీ నాయుడులతో పాటు పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాటతప్పని..మడమ తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి జగన్

విశాలాంధ్ర - పాడేరు : ఇచ్చిన మాటని నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని స్థానిక శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడంలో భాగంగా జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు నేటికి ఐదేళ్ల పూర్తయిన సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కోటగుళ్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్ల పూర్తయిన సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైయస్సార్ కుటుంబులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా గిరిజన ప్రాంతానికి వచ్చినప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని ఆమె తెలిపారు. బాక్సైట్ రద్దుకు సంబంధించిన 97వ జీవో గాని, ఐటిడిఏ పరిధిలో ఉన్న హాస్పిటల్స్ అన్నింటినీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గా మార్చడంలో గాని, పాడేరుకు 500 కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీ ఏర్పాటు గానీ లక్షలాది మంది రైతులకు ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలి ఇవ్వడంలో గానీ ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన వ్యక్తిగా కీర్తి గడించారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సొనారి రత్నకుమారి, వైస్ ఎంపీపీ కనకాలమ్మ, సర్పంచులు సిదరి రాంబాబు, ఎంపీటీసీలు కుతాంగి సూరిబాబు, సర్పంచులు గబ్బాడ చిట్టిబాబు, లకే పార్వతమ్మ, ఎంపీటీసీలు నరసింహమూర్తి, చిట్టెమ్మ, వ్యవసాయ మండల చైర్మన్ సరస్వతి, పసుపుల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బొంజుబాబు పాల్గొన్నారు.

నయనానందంగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారి ఆర్జిత సేవలు ఘనంగా జరిగాయి. స్వర్ణ పుష్పార్చన, నిత్యకల్యాణం వీనుల విందుగా జరిగాయి. మంత్ర పుష్పం, మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. సింహాద్రి అప్పన్న సోదరి, అడవివరంతోపాటు 14 గ్రామాల ప్రజల ఇలవేల్పు, పొలిమేర దేవతగా విరాజిల్లుతున్న శ్రీ సత్తమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. పలువురు భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు, అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు దంపతులు సత్తెమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ముడుపులు ,మొక్కుబడులు చెల్లించుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - హుకుంపేట : ఆదివాసి గ్రామల్లో సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు జడ్పిటీసీ సభ్యుడు రేగం మత్యలింగం అన్నారు. ఆదివారం మండలంలోని దుర్గం, సంపంగిపుట్టు, రణంకోట, మత్యపురం, బంగారంగరువు, బంగారు మెట్ట గ్రామల్లో ఆయన సందర్శించారు. గ్రామల్లో గిరిజ నులకు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో రణంకోట, సంపంగిపుట్టు గ్రామల్లో రోడ్డు సమస్య తీర్చాలని గిరిజ నులు కోరాగా ఆయన స్పందించారు. గ్రామల సమస్యలను ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జిల్లా కలెక్టర్, ఐటిడీఏ పిఓల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరి ంచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యువ జన కార్యదర్శి కోరాబు వెంకట్, పాస్టార్లు జాన్, వెంకట్, ప్రసాద్, కేశవరావు, వెంకట్రావు, స్వామి నాయుడు పాల్గొన్నారు.

ఏయూ లో పాదయాత్ర వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వైఎస్ఆర్‌సీపీ ఎస్‌యూ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వా హించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు కర్నేటి సాయి కృష్ణ ఆంధ్ర యూనివర్సిటీలో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నివాళులు అర్పించి అనంతరం వేడుకగా కేక్ కటింగ్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు వురు విద్యార్థి నాయకులు మాధవరెడ్డి, శివ, పృధ్వి, వివేక్, బాలాజీ, సోమ శేఖర్, నవీన్ దాసు, శివ, దీపక్, బాలాజీ, ఫణి తేజ పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న సంకల్ప పాదయాత్ర సంబరాలు

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 92వ వార్డు ఆర్.ఆర్.వి. పురంలో జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కర రావు ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆనంద్ కుమార్ కేక్ కట్ చేసి కార్యకర్తలు తమ అభిమానమును కృతజ్ఞతను చాటుకున్నారు. అదే విధంగా. ఈరోజు 92 వ వార్డు జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు గారి ఆధ్వర్యంలో 476 సచివాలయం పరిధిలోగల ఆర్.ఆర్. వి.పురం, అజంత పార్కు ఏరియాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త 450 గడపలను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి మరియు వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారాల కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గుని శెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, అక్కిరెడ్డి నాగరాజు, కరణం కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

రాధాకృష్ణ మహోత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి లోని యాదవ సంఘాల నాయకులతో పాటు యాదవులు రాధాకృష్ణ మహోత్సవాలకు తరలి రావాలని పారిశ్రామిక్ ప్రాంతం యాదవ ప్రతినిధులు కోరారు ఆదివారం సమావేశమైన యాదవ నాయకులు సోమవారం ఆర్కే బీచ్ వద్ద నిర్వహించనున్న రాధాకృష్ణ మహోత్సవాలకు జిల్లా నలుమూలల నుండి యాదవులు పాల్గొని ఉన్నారని దీనికి పారిశ్రామి ప్రాంతం పరిధి నుండి కూడా పెద్ద సంఖ్యలో యాదవుల తెలుగు తరలి రావాలని పిలుపునిచ్చారు సాయంత్రం నిర్వహించే కార్యక్రమంలో సేవ గరిడి, సాము గరిడి వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించను నేపథ్యంలో మన ఐక్యతను చాటేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు

యోగాతో సమస్త రోగాలకు స్వస్తి

విశాలాంధ్ర - అనకాపల్లి : ప్రతినిత్యం యోగా సాధన చేయడం ద్వారా సమస్త రోగాలకు స్వస్తి చెప్పొచ్చని ఆంధ్ర యూనివర్సిటీ యోగ విభాగ అధిపతి డాక్టర్ కె .రమేష్ బాబు అన్నారు. అనకాపల్లిలోని యోగా లైఫ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం యోగా, ధ్యానంపై శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితం సాఫీగా సాగాలంటే ప్రతి ఒక్కరు యోగ, ధ్యానం చేయాలన్నారు. ఆంధ్ర యూనివర్సిటీలో యోగాలో పీజీ ,డిప్లొమా కోర్సులు ఉన్నాయని, వాటి ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతంలోని యువత కోసం అనకాపల్లి జిల్లాలో ఏయూ ఒప్పందంతో యోగా లైఫ్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

500 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్), రోటరీ క్లబ్ విశాఖ పెరల్ సిటీ, గీతం ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ సంయుక్తంగా ఆదివారం స్థానిక జోడుగుళ్ళపాలెంలో మెగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. గీతం కేంపస్ లైఫ్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ రావు ముఖ్య అతిధిగా హజరై ప్రారంభించారు. జిమ్సర్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామాంజనేయులు, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతిపద్మజ,గీతం ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ చైర్పర్సన్ ప్రొఫెసర్ చల్లా సురేఖ, డాక్టర్ స్వాతి చిక్కాల,డాక్టర్ సౌదామిని, రోటరీ క్లబ్ విశాఖ పెరల్ సిటీ అధ్యక్షురాలు సురేఖ పట్నాయక్, సహయ గవర్నర్ యు.వి.పట్నాయక్ తదితరులు హజరయ్యారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి అనూహ్య స్పందన లభించింది. దాదాపు 500 మంది స్థానికులు వైద్యశిభిరానికి హజరై వివిధ పరీక్షలు చేస్కొంచు కున్నారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

పోలీస్ సర్కిల్ కేంద్రంగా కే.కోటపాడు

విశాలాంధ్ర - కె. కోటపాడు : కే కోటపాడు కేంద్రంగా కొత్తగా పోలీస్ సర్కిల్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన తరువాత పోలీస్ సేవల విస్తరణ లో భాగంగా ప్రభుత్వం పోలీస్ శాఖలో కొత్తగా సబ్ డివిజన్‌లు, సర్కిళ్లను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా ఇప్పటివరకు చోడవరం సర్కిల్‌లో ఉన్న కే.కోటపాడు పోలీస్ సర్కిల్‌ను కొత్తగా ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జూన్లోనే ఎస్పి గౌతమి సాలి ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వ కార్యదర్శి హరీష్ కుమార్ గుప్త నేడు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. కే కోటపాడు పోలీస్ సర్కిల్ పరిధిలో వి మాడుగుల, దేవరా పల్లి, కె.కోటపాడు, చీడికాడ, ఏ.కోడూరు పోలీస్ స్టేషన్లను చేర్చారు. ఈ ఐదు స్టేషన్లు ఇప్పటివరకు చోడవరం పోలీస్ సర్కిల్‌లో ఉండేవి. కే.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా తాతారావును నియ మించారు. కే.కోటపాడులో పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. నూతన భవనంలోనేపై భాగాన్ని సర్కిల్ కార్యాలయానికి ఉపయోగించడం జరుగుతుందని పోలీస్ అధికారులు చెబుతున్నారు.

యువత మార్పుతోనే దేశాభివృద్ధి : జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి

విశాలాంధ్ర - అరకులోయ : దేశం ప్రగతి పథంలో పయనించాలంటే ముఖ్యంగా నేటి యువతలో మంచి మార్పు రావాలని జిల్లా న్యాయమూర్తి జి.శ్రీదేవి అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ మహిళ పురుష డిగ్రీ కళాశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై విద్యార్థినీ విద్యార్థులను చైతన్య పరిచారు. ప్రధానంగా నేటి యువత మాదకద్రవ్యాలకు బాని సలవుతూ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆమె విచారం వ్యక్తం చేశారు. యువత మార్పు చెందుతే దేశం అభివృద్ధి బాట పట్టడం తథ్యమని అన్నారు. నేటి యువత గంజాయి నాటు సారా ఇతర మారకద్రవ్యాల భారినపడి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సతీష్ కుమార్, సబ్ కలెక్టర్ అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్, సిఐ జీడి.బాబు, సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తాసిల్దార్ వేణుగోపాల్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల పిల్లిని తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత

విశాలాంధ్ర - కోటవురట్ల : తాడేపల్లి ప్యాలెస్‌లో పరజాల చాటున దాక్కుంటున్న పులివెందుల పిల్లిని తరిమి కొట్టడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీను ఆధ్వర్యంలో లింగాపురం శివారు ఉన్న తన తోటలో తెదేపా విస్తృతస్థాయి ఆత్మీయ సమారాధన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో విధ్వంసకరమైన సంఘటనలతో కూడిన అరాచక పాలన కొనసాగుతుందని ధ్వజమెత్తారు. తెదేపా నాయకులు, కార్యకర్తలను చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో పరచాల చాటున దక్కున పులివెందుల పిల్లికి వెన్నులో వణుకు పుట్టుకొస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు వేచలపు జనార్ధన్, కురందాసు నూకరాజు, నక్కపల్లి పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఎస్ రాయవరం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, భాస్కరరావు, సుంకర బాబ్జి, మండల తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు, బోడపాలెం సత్తిబాబు, బత్తుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా సంకల్ప యాత్ర సంబరాలు

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత హోదాలో చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి నేటితో 5 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం నాడు యలమంచిలి పట్టణ వైసీపీ కార్యాలయంలో ఎంపిపి బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా,వైసీపీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్య దొర, వైసిపి సీనియర్ నాయకులు సేనాపతి రాములు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రజా సంకల్ప యాత్ర ఫలితమే రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిగా ప్రజలకు సుభిక్ష పాలన చేసే అవకాశం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, మరిసీశ్వరావు, సతీష్, సంతోష్ కో-అప్షన్ సభ్యులు నర్సింహమూర్తి,వైసీపీ నాయకులు శేఖర్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : ఉప సర్పంచ్ చోడిపల్లి గోవింద్

విశాలాంధ్ర - యస్. రాయవరం : ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నట్లు రేవుపోలవరం ఉప సర్పంచ్ చోడిపల్లి గోవిందు అన్నారు. ఆదివారం అడ్డురోడ్డులో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే మా పై టిడిపి నాయకులు ఆరోపణ లు చేయడం సరికాదని అన్నారు. పెద ఉప్పలం రెవెన్యూ పరిధిలోని ఉన్న ప్రభుత్వ భూములను మా గ్రామస్తులు సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారని అన్నారు. వారికి పట్టాలు మంజూరు చేయాలని ప్రయత్నిస్తే తమ పై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు చోడిపల్లి రమణ, చోడిపల్లి రమణ, వైసీపీ నాయకులు ఎరిపల్లి రమణ, జామి అప్పలరాజు, ఎమ్.శ్రీను, ఎరిపల్లి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల నిర్వాహణపై కమిటీ సమావేశం

విశాలాంధ్ర - పాయకరావుపేట : ఈనెల 14 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు నిర్వహించనున్న 55వ గ్రంధాలయ వారోత్సవాల నిర్వాహణపై పాయకరావుపేట శాఖా గ్రంథాలయంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించినట్లు గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, మహిళా దినోత్సవంతో పాటు పలు పాఠశాలల విద్యార్థులకు వివిధ అంశాలపై వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, క్విజ్, క్రీడలు వంటి పలు పోటీలను నిర్వహించడం జరుగుతుందని లక్ష్మణరావు పేర్కొన్నారు. ఈనెల 21న ముగింపు సమావేశం నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, రామకృష్ణ, సాయికుమార్, గ్రంధాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దాతారం జోగారావు, ఆర్.వి.రత్నం, ఎస్.సత్యనారాయణ, అచ్యుత రావు, సీతారామమూర్తి, బొడసకుర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని సభను విజయవంతం చేయాలి

అధికారులతో మంత్రి అమర్నాథ్, ఎంపీ విజయసాయిరెడ్డి సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈనెల 11వ తేదీన విశాఖ వస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ జిల్లా అధికారులను ఆదే శించారు. ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లా డుతూ విశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభో త్సవాలు చేయడానికి మోదీ వస్తున్నారని చెప్పారు. ప్రధాని సభ జరిగే ప్రాంగణంలో ఎవరికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అమర్నాథ్ ఆదే శించారు. ప్రధాని సభకు పెద్ద ఎత్తున జనం హాజరవుతారని, వారిని ఎంత సురక్షితంగా సభకు తీసుకు వస్తారో, తిరిగి వెళ్ళేట వ్వుడు అదే విధంగా వారు ఇళ్లకు చేరుకోవాలని మంత్రి అమర్నాథ్ అధికారులకు సూచించారు. ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లా డుతూ ప్రధాని మోదీ ఈ నెల 11వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు విశాఖకు చేరు కుంటారని, ఆయనకు ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి స్వాగతం పలుకుతారని తెలియ జేశారు. ఆ తర్వాత ముఖ్య మంత్రి, ప్రధానమంత్రి కాసేపు సమావేశమవుతారని ఆయన చెప్పారు. 12వ తేదీన ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో జరిగే సభలో ఏడు పథకాలకు మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని ఆయన వివరించారు. ప్రధాని సభకు భారీగా తరలివచ్చే జనానికి అవసరమయ్యే కనీస సౌకర్యాలు 10వ తేదీ నాటికి పూర్తి కావాలని విజయ సాయిరెడ్డి అధి కారులను కోరారు. ము ఖ్యంగా తాగు నీరు, టాయి లెట్స్, ఫస్ట్ ఎయిడ్ సెంట ర్లను ఎక్కడి కక్కడ ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

గాయపడిన కార్మికునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నర్సీపట్నం : నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామానికి చెందిన శ్రీవి నాయక భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సేవా సంఘం సభ్యుడు రావణాపల్లి గ్రామానికి చెందిన కొల్లు బాబులు భవన నిర్మాణ రంగంలో పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. దీంతో తోటి భవన నిర్మాణ కార్మికులు సంఘం ఆధ్వర్యంలో రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్య క్షులు ఎల్వి.రమణ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయడం వల్ల ప్రమాదంలో గాయ పడిన, మృతి చెందిన కార్మికులు బోర్డు నుండి ఎటువంటి సహాయం అందకుండా పోవడం వలన అనేక కుటుంబాలు రోడ్డు పడ్డాయని, బోర్డు ద్వారా పథకాలు అందించకపోవడం వలన తోటి కార్మికునికి కొద్దిపాటి ఆర్థిక సహాయం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అల్లు ఎరుకునాయుడు, రుత్తల బాబులు, పారుపల్లి రామకృష్ణ, ఆళ్ల సత్తిబాబు, పిండి శ్రీను పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే జగన్ ఆరాటం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాష్ట్రంలోని ప్రజా సమస్యల పరిష్కారానికై పవన్ కళ్యాణ్ దృష్టి సారిస్తుంటే, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఆరాటపడుతున్నారని జనసేన పార్టీ పిఏసి సభ్యులు కోన తాతారావు తెలిపారు. ఆదివారం నగరంలోని డాబా గార్డెన్స్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని రాక్షస పాలనలోకి నెట్టిందని ఆరోపించారు. కేవలం జనసేన సభకు ఇప్పటం గ్రామస్తులు స్థలం ఇచ్చారనే కక్షతో 53 ఇళ్ళను అన్యాయంగా కూల్చి వేశారన్నారు. ఆ గ్రామానికి ఆర్టీసి బస్సు లేదని, మంగళగిరి మాస్టర్ ప్లాన్ లో కనీసం రోడ్ లేదని, అటువంటప్పుడు 100 అడుగుల రోడ్డు వెడల్పు సాకుతో ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. ప్రైవేట్ స్థలం అయితే ముందుగా నోటీసులు ఇచ్చి, నష్ట పరిహారం చెల్లించి రోడ్లు వేయాలని, అలా చేశారా అని అడిగారు. జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు నీటిని ఎలా కొలుస్తారో తెలియదన్నారు. జోగి రమేష్ ఒక ఇల్లు కూల్చలేదని అబద్దాలు ఆడుతున్నారన్నారు. పవన్ కళ్యాణ్ వారానికి ఒక రోజు వస్తారని మంత్రి అమర్నాథ్ అంటున్నారని, అలా అయితే ముఖ్యమంత్రి జగన్ 15 రోజులకి ఒకసారైనా బయటకు రారని దానికి ఏమంటారన్నారు. సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ ను తప్పుడు విమర్శలు చేస్తే తగిన పరిహారం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, గాజువాక

E.A. 130/2021 in E.P. 153/2017 in O.S. 254/2015

Between:
వేగి జయంతి.... పిటీషనర్
And:
సింగవరపు భాస్కరరావు.... రెస్పాండెంట్లు

జెడిఆర్‌కు నోటీసు

టు
సింగవరపు భాస్కరరావు, తండ్రి వెంకటస్వామి
నావెల్ డాక్‌యార్డ్, విశ్రాంత ఉద్యోగి,
బ్లాక్ నెం. 53/2, అశోక్‌నగర్, 104 ఏరియా
విశాఖపట్నం సిటీ, విశాఖపట్నం-530008.

పైన తెలిపిన డి.హెచ్.ఆర్, మీ పై దావా వేసి, మీ రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కోర్టు వారిచే జప్తు చేయించగా, నావెల్ డాక్‌యార్డు అధికారులు రూ. 3,16,106/- కోర్టులో డిపాజిట్ చేసి యున్నారు. డి.హెచ్.ఆర్ చెక్ పిటీషన్ దాఖలు చేయగా, కోర్టువారు మీకు నోటీసు జారీ చేయమనగా, మీరు నోటీసు అందుకోకపోవడం మూలంగా, ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు తెలియజేయవలసినదిగా కోర్టువారు ఆర్డర్ చేసియున్నారు. ఈ విషయం నోటీసుగా భావించి మీరు పైన పేర్కొనబడిన కోర్టు వారి ముందు తే. 22-11-2022 దిన ఉ॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీచే సరిఅయిన బోగట్టా ఇవ్వబడిన వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరు కావలెను. అలా హాజరు కానియెడల పై వ్యాజ్యం, మీ పరోక్షంలో తీర్మానం జరుపబడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఆర్డర్ ప్రకారం

డి.వి. రామారావు, అడ్వకేట్
డో.నెం.25-1-23/3,
గోపాలరెడ్డి నగర్, గాజువాక
విశాఖపట్నం-530044.
సెల్ : 9849595933

బీచ్ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సాగర తీర స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా బీచ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పిలుపు నిచ్చారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ సూచన మేరకు ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, స్థానిక ప్రజలు, హెచ్ వి సి ఎల్ ప్రతినిధులు, సిఐయస్ఎఫ్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, సాగర్ నగర్ బీచ్ లో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు బీచ్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో నగరంలోని సముద్ర తీర ప్రాంతాలను పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని ప్రతి నెల మొదటి ఆదివారం విజయవంతంగా నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఇప్పటివరకు జరిగిన 6 విడతల బీచ్ క్లీన్ కార్యక్రమంలో 175 టన్నులకు పైగా ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించడం జరిగిందన్నారు. రద్దీ ఎక్కువగా ఉండే బీచ్ ప్రాంతాలను గుర్తించి వాటిని 10 సంస్థలు దత్తత తీసుకున్నాయన్నారు. ప్రతి రోజు సదరు సంస్థల సభ్యులు ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించడం జరుగుతుందన్నారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతిరోజు టూరిస్టులు విశాఖలోని వివిధ బీచ్ ప్రాంతాల్లో సందర్శిస్తుంటూరని, వీరికి సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగించకుండా అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ఈ నెల 11 , 12 తేదీ లలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్ల బాధ్యతలతో నిరంతరం శ్రమిస్తున్నప్పటికి బీచ్ క్లీన్ కార్యక్రమంలో పాల్గొన్న రెవెన్యూ, పోలీస్, జీవిఎంసి, ఇతర శాఖల అధికారులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్, జీవిఎంసి కమిషనర్ రాజాబాబు, ఆర్‌డిఓ హుస్సేన్ సాహెబ్, రెవెన్యూ అధికారులు, జీవిఎంసి అధికారులు, హెచ్‌పిసిఎల్ ప్రతినిధులు, సిఐయస్ఎఫ్ సిబ్బంది, పలు ఎన్.జి.ఓ సంస్థల ప్రతినిదులు, ప్రభుత్వ శాఖల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, హాజరయ్యారు.

అయ్యన్నకు సంఘీభావం తెలిపిన కేంద్ర మాజీ మంత్రి అశోక్‌గజపతిరాజు

విశాలాంధ్ర - నర్సీపట్నం : ఇటీవల సిఐడి పోలీసులు అరెస్టు చేసి బెయిల్‌పై వచ్చిన మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్‌గజ పతిరాజు ఆదివారం అయ్యన్న నివాసంలో కలిసి పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవస్థలన్ని అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రశ్నించే గొంతుకు కళ్లెం వేయాలని చూడటం సరికాదన్నారు. అదేవిధంగా నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి కూడా పరామర్శించారు.

రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఘన నివాళి

విశాలాంధ్ర - నాతవరం : ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర మొదలుపెట్టి నేటికి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం వైసిపి నాయకులు నాతవరం మెయిన్ రోడ్డులో గల దివంగత ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖరఖరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి సాగిన లక్ష్మణమూర్తి మాట్లాడుతూ 2017 నవంబర్ 6వ తేదీన ఇడుపులపాయలోని దివంగత వైయస్.రాజ శేఖర్‌రెడ్డి సమాధి వద్ద పాదయాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. మొత్తం 3648 కిలో మీటర్లు పాదయాత్ర చేసి రాష్ట్రంలోని అందరి సమస్యలు తెలుసుకొని వాటినే మేనిఫెస్టోలో పొందుపర్చి ముఖ్యమంత్రి అయిన తర్వాత నవరత్నాల పేరుతో అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైల పోతురాజు, నాతవరం సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాపారపు వెంకటరమణ తదితరులున్నారు.

గ్రంధాలయంలో బుక్ రీడింగ్

విశాలాంధ్ర - నర్సీపట్నం : చిల్డ్రన్స్ క్లబ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నర్సీపట్నం శాఖా గ్రంధాలయంలో గ్రంధాల యాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో బుక్ రీడింగ్, దేశ నాయకులు జీవిత చరిత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో పాదయాత్ర వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖసిటీ : సీఎం వై.యస్.జగన్ ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి 5 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఆదివారం నగర వైసీపీ కార్యాలయంలో పాదయాత్ర వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు ముత్తం శెట్టి శ్రీనివాస్ రావు (అవంతి), కో ఆప్షన సభ్యులు బెహార్ భాస్కర్ రావు నిర్వహణలో డా వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలు తో నివాళి అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ జరిగింది. ఈ సందర్భంగా వై.యస్.రాజశేఖర్, వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఓదార్పు యాత్ర, పాద యాత్ర, పార్టీ అని కార్యక్రమాలు లో పాల్గొన్న గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగి రెడ్డిను సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో ఎంపీ ఎం.వి.వి. సత్యనారాయణ, నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్ వర్సన్ జల్లాపాలి సుబద్ర, ఎమ్మెల్సీ వరుద కళ్యాణి, శాసనసభ్యులు తిప్పల నాగి రెడ్డి, సమన్వ యకర్తలు అక్కరమాని విజయ నిర్మల, తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు కోలా గురువులు, శోభ స్వాతి రాణి, జాన్ వెస్లీ, సుజత సత్యనారాయణ, సుజాత నూక రాజు, మాధవి వర్మ , కొల్లి సింహాచలం, రవి రెడ్డి, రొంగాలి జగ్గన్నాధం, రవి, ద్రోణంరాజు శ్రీ వత్సావ్, పేడాడ రమణి, కార్పొరేటర్ల అప్పల రత్నం, నాగ శేశి కల, భూపతి రాజు సుజత, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంకల్పయాత్రకు ఐదేళ్లు

విశాలాంధ్ర - వి.మాడుగుల : ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలు తెలుసు కునేందుకు సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి, అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన, ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం సంబరాలు జరుపు కున్నారు. బస్టాండ్ ఆవరణలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెదబాబు, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, వైకాపా టౌన్ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీను, కో-ఆప్షన్ సభ్యురాలు షేక్ అహ్మద్ ఉన్నిసా, సయ్యపురెడ్డి సత్తిబాబు, శీలామంతుల వాసు, ఎడ్ల హేమంత్, రామచంద్రరావు, సమ్మంగి జగన్ తదితరులు పాల్గొన్నారు.

బలిమెల నుంచి 4 వేల క్యూసెక్కుల నీరు విడుదల

విశాలాంధ్ర - సీలేరు : బలిమెల జలాశయం నుంచి ఆంధ్రా వాటాగా శనివారం నుంచి నాలుగు వేల క్యూసెక్కుల నీటిని తీసుకుంటున్నామని ఏపి జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ సూపరింటెంటెంట్ ఇంజనీర్(సివిల్) కెకెవి.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం డొంకరాయి జలాశయానికి ఇన్‌ఫ్లో తక్కువగా ఉండటంతో బలిమెల నుంచి తీసుకునే నీటిని రెండు వేల క్యూసెక్కుల నుంచి నాలుగు వేలకు పెంచామన్నారు. ఈ ఏడాది సీలేరు కాంప్లెక్స్ పరిధిలో కూడా నీటి నిల్వలు తక్కువగానే ఉన్నాయని, రబీ సీజన్‌లో గోదావరి డెల్టాకు విద్యుత్ ఉత్పత్తి అనంతరం నీటిని విడుదల చేస్తామని చెప్పారు. ప్రస్తుతం సీలేరు కాంప్లెక్స్‌లో బలిమెల నుంచి తీసుకుంటున్న ఆంధ్రా వాటా నీటితో కలిపి 44.1591 టిఎంసిలు ఉందన్నారు. ఈ నీటినే వచ్చే ఏడాది జూన్ నెలాఖరు వరకు వినియోగిస్తే సీలేరు కాంప్లెక్స్‌లోని జలవిద్యుత్ కేంద్రాలకు నీటి కొరత ఏర్పడదని తెలిపారు. గోదావరి డెల్టాకు రబీలో ఎన్ని టిఎంసిల నీరు విడుదల చేయాలన్నది ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు ఉంటుందని ఆయన చెప్పారు.

ట్రైబల్ బాలికల బాక్సింగ్ శిక్షణకు విశేష స్పందన

విశాలాంధ్ర - నర్సీపట్నం : నింజాస్ అకాడమీలో ట్రైబల్ గర్ల్స్ బాక్సింగ్ శిక్షణకు విశేష స్పందన లభిస్తోంది. నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ట్రైబల్ హాస్టల్ నుండి అండర్-19 జూనియర్ అండ్ యూత్ విద్యార్థినులు మంచి బాక్సింగ్ శిక్షణను తీసుకుంటున్నారు. వీటితో పాటు, పోలీస్ ఇతర డిపార్టుమెంట్‌లలో ఉద్యోగం కోసం కూడా ఈ శిక్షణ అవసరమని భావిస్తున్నారు. ఫిజికల్ ఫిట్నెస్‌లలో కూడా ట్రైనింగ్ ఇస్తున్నారు. వీరికి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ అనకాపల్లి వారు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నట్లు చీఫ్ కోచ్ నగిరెడ్డి సూర్యారావు తెలిపారు. ఈ ట్రైనింగ్‌ను అందరూ ఉపయోగించుకోవాలని శాప్ కోచ్ అబ్బుని 9332777778ను సంప్రదించాలన్నారు.

ఎన్ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కాలేజీ నూతన వరవడి

విశాలాంధ్ర - ఆనందపురం : నడింపల్లి సత్యనారాయణ రాజు ఇంజనీరింగ్ కళాశాల సొంత్యము నందు విద్యార్థులకు నూతన విద్యార్థులకు స్థానికంగా కళాశాలలో ఘనంగా ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఐటీ ఎమ్ ఎన్ సి విప్రో హెడ్ గ్లోబల్ పెసర్స్ ఎంగేజ్మెంట్ పి.బి .కొట్టూర్, ప్రొఫెసర్ ఆఫ్ ఏ యూ ఎన్ ఫార్మర్ బిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె. రాంజీ, పాల్గొన్నారు ,సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఆర్ఐటి కళాశాల నందు నూతన విద్యా విధానాన్ని విద్యార్థులకు లభ్యమయ్యే విధంగా ఇంటర్ షిప్ ప్రత్యేకమైన నైపుణ్యత కోర్సులు ద్వితీయ సంవత్సరం నుండి ఫ్రీ ప్లేస్మెంట్ అవకాశాలు విద్యార్థులకు మరింత విజ్ఞానం కాలేజీ అటానమస్ విధానంలో బహుముఖ కోర్సులతోపాటు విద్యను ప్రవేశపెట్టాలని, 2075 సంవత్సరం కల్లా భారతదేశం నెంబర్ వన్ ఆర్థికవృద్ధి చెందుతుందని అందులో అందరూ భాగస్వాములు అవ్వాలని ఇండస్ట్రీ 4.0 అటానమేషన్ శిక్షణ రాబోయే అతిపెద్ద విప్లవని తెలిపారు అనంతరం అకాడమిక్ సంవత్సరంలో అత్యుత్తమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులకు చైర్మన్ మీదగా మెరిట్ స్కాలర్షిప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నడింపల్లి సత్యనారాయణ రాజు, కళాశాల డైరెక్టర్ మురుగదాస్, సెక్రటరీ ప్రసాద్ రాజు, ట్రెజరర్ కనకరాజు, డీన్ శర్మ, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధికి కృషి : ఆనంద్‌కుమార్

విశాలాంధ్ర - మల్కాపురం : పశ్చిమ ఇంచార్జి ఆడారి ఆనందకుమార్ ఆదివారం ఆయన క్యాంపు ఆఫీస్ నందు 58 వార్డ్ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తు వార్డ్ సమగ్ర అభిరుద్ది కృషి చేస్తానని, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న అభిరుద్ది సంక్షేమ పథకాలు ప్రజలకు చేరు విధముగా పని చెయ్యాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమం లో వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందల లావణ్య, వార్డ్ అధ్యక్షులు గులిగిందల కృష్ణ, ఎదురు అప్పలస్వామి, ఎదురు రాజు, తోసంగి రమణి, చుక్క వరలష్మి,పెద్దాడ రమణ, అప్పలరాజు, జి. సత్య నారాయణ, నారాయణ రెడ్డి, చిన్న రెడ్డి, రాజబాబు, మహేష్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, గిన్ని శ్రీను, కోట కృష్ణ, సాల్మన్ రాజు, నర్సింగ్, బాబీ, సురేష్, రవి, శ్రీరామ్మూర్తీ, సత్యవతి, సుబ్బలష్మి, రాంబాబు, కన్నబాబు, జగన్నాధం నాయకులు కార్యకర్తల పాల్గొన్నారు

కాపు సంక్షేమ సేన కార్తీక వనసమారాధన

విశాలాంధ్ర - నాతవరం : మండలంలో తాండవ జలాశయం దిగువ భాగాన ఉన్న శ్రీశ్రీ నల్ల గొండమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం అనకాపల్లి పార్లమెంటరీ స్థాయి కాపు సంక్షేమ సేన కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లాతో పాటు కాకినాడ జిల్లా చెందిన కాపు, బలిజ, ఒంటరి, మున్నూరు కాపులతో పాటు నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో ఉన్న నాలుగు మండలాల నుంచి కాపులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీలకు అతీతంగా కాపుల ఐక్యతను చాటాలని కాపు ముఖ్యమంత్రి కావాలని వారు ఆకాంక్షించారు. జై కాపు అంటూ నినాదాలతో ఆ ప్రాంగణమంతా హోరెత్తిపోయింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ పరిధిలో ఉన్న ఏడు మండలాల కాపు నాయకులు, కాపులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం మహిళలకు కుర్చీల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఇటువంటి మహోత్తరమైన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన నాతవరం మండలం కాపులకు, కాపు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

భద్రత పాటించకపోతే కఠిన చర్యలు

విశాలాంధ్ర - పాడేరు : స్థానిక మోదకొండమ్మ ఘాట్ రోడ్ లో తరచూ జరగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం పాడేరు ఘాట్ అమ్మవారి పాదాలు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేసి హెల్మెట్ పెట్టుకోకుండా వస్తున్న వాహనదారులకు, ప్రయాణికులు తో వస్తున్న గూడ్స్ వెహికల్ కు 50 వాహనాలపై అపరాధ రుసుములు వేశారు .పాడేరు పర్యాటక ప్రాంతాలకు వస్తున్న పర్యాటకులకు, ప్రజలకు పాడేరు పోలీస్ వారి విజ్ఞప్తి మోటార్ సైకిల్ మీద వచ్చిన వాళ్ళు తప్పని సరిగా హెల్మెట్ ధరించలని,గూడ్స్ వెహికల్ లో ప్రయాణం చేయకూడదని, ఇక మీదట ప్రయాణికులతో వచ్చిన గూడ్స్ వెహికల్స్ ను సీజ్ చేయబడుతుందని తెలిపారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడప రాదని, కార్ డ్రైవర్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవలని, తెలిపారు. ప్రయాణికులు భద్రత చర్యలు పాటిస్తూ ప్రయాణం చేయాలని వ్యక్తిగత భద్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐలు లక్ష్మణరావు, రంజిత్ సిబ్బంది పాల్గొన్నారు.

వరికి దోమ పోటు

విశాలాంధ్ర - మాకవరపాలెం : వరికి దోమపోటు అధికంగా సోకినట్లు మండల వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమపోటుతో మొదలు నుంచి వరి పంట ఎండిపోతున్న విషయాన్ని గుర్తించడం జరిగిందన్నారు. కొన్ని ప్రాంతాల్లో అగ్గి తెగులు సోకిందన్నారు. ఈ నేపధ్యంలో పల్లపు పొలాల్లో నీటిని పూర్తిగా తీసేయాలన్నారు. సుడి దోమ నివారణకు ఎసిపేట్, బుప్రోపెజిన్ లేదా పైమెట్రోజిన్ మందును, అగ్గి తెగులు నివారణకు యూరియా వాడకాన్ని నిలిపివేయడంతో పాటు ట్రైసైక్లోజోన్ మందులు పిచికారీ చేయాలన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర రాష్ట్ర అభివృద్ధికి నాంది

విశాలాంధ్ర - పెందుర్తి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సరిగ్గా ఐదేళ్ల క్రితం చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర రాష్ట్ర అభివృద్ధికి నాంది పలికిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధికార ప్రతినిధి, హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యతిరాజుల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆనాటి ప్రతిపక్ష నేతగా జగన్ ప్రజా సంకల్పయాత్ర చేపట్టి 5 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అప్పుడు వైయస్సార్ నేడు జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందు తోందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగైనయని తెలిపారు. మరో 40 ఏళ్లు ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఏపీ ఎదగాలంటే జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు చెబుతున్న కల్లబొల్లి కబుర్లు నమ్మొద్దని నాగేశ్వరరావు ఉద్బోధించారు.

సత్యవరంలో అగ్ని ప్రమాదం : రూ.15 లక్షలు ఆస్తి నష్టం

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని సత్యవరం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి 6 దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. గ్రామంలో విద్యుత్ తీగలకు కొమ్మలు తగిలి మంటలు చెలరేగాయి. దీంతో క్రింద ఉన్న దుకాణాలకు మంటలు వ్యాపించాయి. ఒక్కసారిగా మంటలు ఉవ్వెత్తున చెలరేగి ఒక దుకాణం నుంచి మరో దుకాణానికి వ్యాపించి అక్కడ ఉన్న ఆరు దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.15 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్టు బాధితులు ఉప్పు చల్లారావు, సకిలేటి దుర్గారావు, తంపా రమణ, తంపా వీరబాబు, బొండాడ శ్రీనివాసరావు, కీర్తి శివశంకర్, రొట్టి బాలు, కొసనం కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

డ్రైనేజీల పైనే పలు దుకాణాల షెడ్లు

విశాలాంధ్ర - యలమంచిలి : పట్టణ మున్సిపాలిటీలో గత సంవత్సరం జూలైలో ఆక్రమణల తొలగింపులు నేపథ్యంలో ఎన్నో సంవత్సరాలుగా చిరు వ్యాపారులు గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు పక్కన వ్యాపారాలు కోసం ఏర్పాటు చేసుకున్న దుకాణాలను ఖాళీ చేయించారు.దానితో రోడ్డు పక్కన పార్కింగ్ స్థలం ఏర్పడటమే కాకుండా రోడ్డు పక్కన పలు చెట్లు ఉండటం కూడా ప్రజల కళ్ళకు ఇంపుగా కనిపించి స్థానికులు మున్సిపల్ అధికారులను అభినందించారు కూడా.అయితే అప్పట్లో మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ తోట కృష్ణవేణిని పండ్ల అమ్మకపు దారులకి గాంధీనగర్ లో ఉన్న రైతు బజారులో ఉన్న షాపులను కేటాయిస్తామని, అలాగే తిను బండారాలకి రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న ఖాళీ ప్రదేశంలో వారి దూకాణాలను ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామన్నప్పటికి ఎవరూ ముందుకు రాలేదు. డ్రైనేజీల మీద తోపుడు బళ్ల వరకు మాత్రమే అనుమతి ఇస్తున్నామని ఉదయం నుండి రాత్రి వరకు అమ్మకాలు కొనసాగించి అనంతరం తీసేయ్యాలని సూచించారు. అందుకు వ్యాపారస్తులు ఒప్పుకుని ప్రస్తుతానికి తమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.ఇది ఇలా ఉంటే యలమంచిలి పట్టణ రహదారి కిరువైపులా కొన్ని షాపింగ్ కాంప్లెక్స్ ల వాళ్ళు ఏకంగా డ్రైనేజీలపైకే షెడ్డులను ఏర్పాటు చేసుకోవడంతో పాటుగా డ్రైనేజీని దాటుకుని మరీ వ్యాపార ప్రకటన బోర్డులను అమర్చారు. ఇదంతా కళ్ళకు కట్టినట్లే కనిపిస్తున్నప్పటికి అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని చర్చనీయాంశంగా మారింది.దీనిపై సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రధానోపాధ్యాయుల మెమోలను ఉపసంహరించుకోవాలి : యూటీఎఫ్

విశాలాంధ్ర - అరకులోయ : అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖాధికారి ప్రధానోపాధ్యాయులకు జారీ చేసిన మెమోలను తక్షణమే ఉపసంహరించుకోవాలి యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరావు డిమాండ్ చేశారు. ఆదివారం అరకులోయ గిరిజన సంఘం కార్యక్రమంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లా విద్యాశాఖ అధికారి జారీ చేసిన మెమోలను తక్షణమే రద్దు చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్ నంబర్స్ బైజ్యూస్ యాప్ ఆన్లైన్ ద్వారా తరగతులు నిర్వహించడం కోసం రిజిస్ట్రేషన్ చేయాలని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేసిందని గిరిజనుల విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ లేక పోవడం వలన జిల్లా వ్యాప్తంగా చాలా మంది ప్రధానోపాధ్యాయులు ఆన్లైన్లో ఫోన్ నెంబర్లు రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం లేక చేయలేకపోయాతున్నారని అన్నారు.గిరిజన ప్రాంతంలో నెట్వర్క్ ఫోన్ నెంబర్ లేకపోవడం వల్ల ఆన్లైన్ కు అడ్డంకిగా మారిందన్నారు.జిల్లా విద్యాశాఖాధికారి మెమోలు జారీ చేయడం ద్వారా ఉపాధ్యాయులు ఆందోళనలకు గురిచేసే విధంగా ఉన్నాయని తక్షణమే జారీచేసిన మెమోలను ఉపసంహరణ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఎ సబ్ కమిటీ కో కన్వీనర్ యం.బాబురావు అనంతగిరి మండల అధ్యక్షుడు పి.దేముడు పాల్గొన్నారు.

పర్యాటకులతో రేవుపోలవరం తీరంలో సందడి

విశాలాంధ్ర - యస్.రాయవరం : పర్యాటకులతో సముద్ర తీర ప్రాంత రేవుపోలవరం గ్రామంలో సందడి నెలకొంది. కార్తీక మాసం ఆదివారం కావడంతో పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు రావడం జరిగింది. ఉదయం నుంచి పర్యాటకులు తీరం సమీపంలో కొబ్బరి, జీడి తోటలలో భోజనాలు చేసి సాయంత్రం సమయంలో సముద్ర స్నానాలు చేసి ఆనందం వ్యక్తం చేశారు. తీరంలో తమ సెల్ ఫోన్‌లో సెల్ఫీలు తీసుకున్నారు.పలువు యువకులు గుర్రాలు పైకి ఎక్కి స్వారీలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెంటకోట మెరైన్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. తీర ప్రాంతంను మెరైన్ సిఐ నారిమణి, ఎస్సై రమణ పరిశీలించి పర్యాటకుల పలు సూచనలు చేశారు.

ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర - పాడేరు : తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి గాడు చిన్ని కుమారి లక్ష్మి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యువత అంతా పట్టుదలతో కృషి చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు తెలిపారు. అలాగే సభ్యత్వ నమోదు పత్రాలను గడువు ముగిస్తున్నందున ఆన్లైన్లో త్వరగా చేయాలని రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు తెలియజేశారు. గ్రాడియట్ ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తి చేసేందుకు యువకులు ఉత్సాహంగా పనిచేయాలని యువకులను సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన నాయకులు జగదీష్,విశ్వనాధం పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : మండలంలో మర్రిబంద గ్రామ సమీప జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం యాక చిలకమ్మ(62) అనే వృద్ధురాలు మృతి చెందింది. ఈ ఘటనపై రూరల్ ఎస్సై కె.సన్నిబాబు తెలిపిన వివరాల ప్రకారం మర్రిబంద గ్రామానికి చెందిన యాక చిలకమ్మ అనే వృద్ధురాలిని ఆదివారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో రోడ్డు పక్కన వడి ఉన్నట్లు స్థానికులు సమాచారం ఇచ్చారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నేడు మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర - రాంబిల్లి : మండల స్థాయి క్రీడా పోటీలకు క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం నేడు జెడ్పిటిసి నాగరాజు,వైసిపి మండల కన్వీనర్ శ్రీనుబాబులు ప్రారంభించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి సూర్యారావు తెలిపారు. మండలంలో గల ఆశక్తి కలిగిన యువతీ యువకులు ఈ క్రీడాకారుల ఎంపికలకు పాల్గొనాలని తెలిపారు.ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు మంగళవారం నాడు నియోజకవర్గ స్థాయిలో యలమంచిలిలో జరుగు పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు.

గిరిజన ప్రాంత ప్రజలకు వైసీపీ పార్టీ ద్రోహం చేస్తుంది

విశాలాంధ్ర - సీలేరు : అల్లూరి జిల్లా గిరిజన ప్రాంత ప్రజలకు వైసీపీ పార్టీ ద్రోహం చేస్తుందని జికెవీధి మండల టీడీపీ యువత అధ్య క్షులు ముర్ల కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల ప్రజలు వైసీపీ పార్టీకి రెండూ దఫాలు అధికారంలో ఇస్తే గిరిజన ప్రాంతాలకు నట్టేట ముంచారన్నారు. సంక్షేమ పథకాలతో ముడిపెట్టి గ్రామాల అభివృద్ధి పక్కన పెడతారా అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలతో గ్రామాలు అభివృద్ధి జరుగుతుందని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపి, ఎమ్మెల్యేలు, జెడ్పీటీసీ, ఎంపిటిసిలు, ఎంపిపిలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు డబ్బాకొట్టుకుంటూ ప్రచారాలు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు అవుతున్నా గిరిజన ప్రాంతాలకు మీరు చేసిన అభివృద్ధి ఏంటన్నారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఏం చేశారన్నారు. సర్పంచుల ఆర్థిక సంఘం నిధులు ఏంచేశారని, నిరుద్యోగుల కోసం ఏడాదికి లక్ష ఉద్యోగాలని చెప్పిన మాట ఏం చేశారన్నారు. కాంట్రాక్ట్ బేస్ ఉద్యోగస్తులకు రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన మాట ఏంచేశారన్నారు. ఉద్యోగస్తులకు సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన మాటను ఏం చేశారన్నారు. ఈ మూడున్నర సంవత్సరంలో స్కూల్ విలీనం అని చెప్పి ఉద్యోగాల సంఖ్య తగ్గించారని, ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న నిరుద్యోగ భృతి తీసేశారన్నారు. భూమి కరెంట్ బిల్లులు ఎక్కువ వచ్చాయని పథకాలు తొలిగించారని, అమ్మఒడి పథకం పెట్టి బెస్ట్ అలైలబుల్ స్కూల్‌ను దూరం చేశారని ఎద్దేవా చేశారు.

నేవీ నిర్వాసితుల సహనాన్ని పరీక్షించొద్దు

విశాలాంధ్ర - రాంబిల్లి : ఏడు రోజులుగా వాడ నర్సాపురం నేవీ మెయిన్ గేటు వద్ద నేటికి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నేవీ నిర్వాసిత 8 గ్రామాల ప్రజలు శాంతియుతంగా చేస్తున్న ఆందోళనా శిభి రాన్ని ఆదివారం నాడు ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, టిడిపి సీనియర్ నాయకులు లాలం భాస్కర్ రావు లు సందర్శించి మద్దతు తెలుపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 17 సంవ త్సరాలుగా తమ సమస్యలు పరిష్కరించండి అంటూ పోరాటాలు చేస్తున్న నేవి నిర్వాసితుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణిని వ్యవహరిస్తున్నాయని ఇప్పటికైనా వీరి సమస్యలు పరిష్కారానికి జిల్లా కలెక్టర్, నేవీ అధికారులు, చొరవ చూపాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించి చిత్త శుద్దితో వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. 7వ రోజు ధర్నా శిభిరం వద్దకు అనకా పల్లి ఆర్డీఓ చిన్నికృష్ణ, ఫిషరీస్ జె.డి. లక్ష్మణమూర్తి, నేవి ఎస్‌డిసి లక్ష్మణమూర్తి వచ్చి నిర్వాసితులు సమస్యలు పై కలెక్టర్ తో చర్చించామని తక్కువ సమయంలో కొన్ని సమస్యలును, మరి కొంత సమయం తీసుకుని మరికొన్ని సమస్యలు పరిష్కరించుకోవ డానికి, గ్రామాలు తరలిస్తే కొన్ని ప్రదేశాలు అనుకోవడం జరిగిందని మీతో చర్చలు జరవడానికి కలెక్టర్ సిద్ధంగా వున్నారు కాబట్టి పెద్దలు చర్చలకు రావాలని కోరారు.

సేవలోనే నిజమైన ఆనందం : కార్పొరేటర్ హేమలత

విశాలాంధ్ర - మధురవాడ : తనను, తమ పార్టీనీ నమ్మి గెలిపించిన వార్డు అభివద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తూ వారి అభ్యున్నతికి సహాయ సహకారాలు అందించడంలోనే అసలైన ఆనందం పొందు తున్నాను అని 5వ వార్డు కార్పొరేటర్ హేమలత పేర్కొన్నారు. ఆదివారం 5వ వార్డు కార్పొరేటర్ హేమలత పుట్టిన రోజు వేడుకలు బొట్టవానిపాలెం టీడీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టి.డి.పి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, నియోజకవర్గ ఇన్చార్జ్ కోరాడరాజబాబు, 2వ వార్డు కార్పొరేటర్ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి గాడు చిన్ని కుమారిలక్ష్మి, 7వ వర్డ్ కార్పొరేటర్ పిళ్ల మంగమ్మ, పిళ్ల వెంకట్రావు, 10, 28 వార్డుల కార్పొరేటర్లు మద్దిల రామలక్ష్మి, డాక్టర్ ముక్క శ్రావణి, రాష్ట్ర కార్యదర్శి 3వ వార్డు అధ్యక్షులు గంటానూకరాజు, అతి థులుగా హాజరై టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు గారాలపట్టి కార్పొరేటర్ మొల్లి హేమలతకు జన్మదిన శుభాకాంక్షలు అందజేసి ఘనం గా సన్మానం నించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. శుభాకాంక్షలు అందించిన వారిలో మధిరవాడ పాత్రికేయులు వున్నారు. సర్వమత వేదపండితులు ఆశీస్సులు అందించారు. స్థానిక సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని, వార్డు ప్రజలకు అందు బాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ (జపాన్), రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు తదితరలు పాల్గొన్నారు.